తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
బుధవారం 4-9-2024 పేజీలు : 8









# భయపడేది లేదు..!

## కాంగ్రెస్‌కు హరీష్ రావు స్ట్రాంగ్ వార్నింగ్..

ఖమ్మం, సెప్టెంబర్ 03: నగరంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల కారణంగా భారీ నష్టం సంభవించిందన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగానే భారీ నష్టం వాటిల్లిందని విమర్శించారు. వరద బాధితులకు సహాయం చేసేందుకే తాము ఇక్కడికి వచ్చామన్నారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలను కాపాడలేకపోయారని హరీష్ రావు విమర్శించారు. పాలనపై పట్టుకోల్పోయిన సీఎం.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందన్నారు. కట్టు బట్టలు తప్ప తమవద్ద ఏమీ లేవని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్పోయిన వస్తువులకు రూ. 2 లక్షల ఆర్థిక పరిహారం ఇవ్వాలన్నారు. ఎంతో మంది విద్యార్థుల సర్టిఫికెట్లు వరదలో కొట్టుకుపోయాయని.. వారి సర్టిఫికెట్లను వారికి ఇప్పించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. వరద బాధితులకు కనీసం మంచినీళ్లు, అన్నం కూడా అందించలేకపోయారని ప్రభుత్వం తీరుపై హరీష్ రావు ధ్వజమెత్తారు.

# పేకాట స్థావరంపై గద్వాల్ రూరల్ పోలీసులు దాడి

**32 వేల రూపాయలు, ఒక స్కూటీ, ఒక మొబైల్ స్వాధీనం**

**11మంది పై కేసు నమోదు**

**అక్షర విజేత గద్వాల్ టౌన్:** అనంతపూర్ గ్రామ దగ్గరలో పూడూరు శివారులో కొందరు పేకాట స్థావరం నిర్వహిస్తున్నట్టు గద్వాల్ రూరల్ పోలీసులకు నమ్మదగిన సమచారం రాగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బంది తో కలిసి వ్యూహాత్మకంగా నిఘా ఉంచి పేకాట స్థావరం పై దాడి చేసి ఒకరిని అరెస్ట్ చెయ్యగా మరి కొందరు పారిపోవడం జరిగిందనీ ఎస్సై తెలిపారు. వారి నుండి 32000/- రూపాయాల నగదు ఒక స్కూటీ, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని 11మంది వినోద్ - మెల్ల చేర్వు, చరణ్ - మెల్ల చేరవు, తిమ్మప్ప- కూర్వపల్లి, , గోవర్దన్-కొండపల్లి, నరసింహ- దౌదర్ పల్లి, జానీ చంద్రన్న మెల్ల చెర్వు, ప్రభాకర్ మెల్ల చేర్వు, తిమ్మన్న గద్వాల్, పరుష కుర్వపల్లి, సుధాకర్ మార్ల బీడు, ఆంజనేయులు - కుర్వపల్లె పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ తెలిపారు.

# తెగిన రోడ్లకు మరమ్మతు చేయిస్తాం

**భూత్పూర్ గ్రామ సమీపంలో తెగిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాటికి శ్రీహరి - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**- భూత్పూర్, కొత్తపల్లి గ్రామాల మధ్య తెగిన రోడ్డు పరిశీలన**



మక్తల్ రూరల్, సెప్టెంబరు 3 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మక్తల్ మండలంలోని భూత్పూరు, కొత్తపల్లి గ్రామాల ఉన్న రోడ్డు తెగిపోవడంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం పరిశీలించి, మరమ్మతులు చేయాలని ఏఈ మారుతిని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు వాళ్ల పొలాల్లో పారుతున్న నీటి వల్ల పంటలు నష్టపోతున్నారని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరడంతో సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

**చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

మక్తల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్, రింగ్‌బాల్, సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి గొప్ప లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని సాకారం చేసే దిశగా చదువుకోవాలన్నారు. అదే విధంగా క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యతు ఉంటుందన్నారు. టెన్నికాయిట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన కీర్తి, అజయ్‌కుమార్, సైక్లింగ్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన అనిత, జయలలితను సన్మానించారు. ప్రతీ ఒక్కరు క్రీడల్లో రాణిస్తే తనవంతు సహాకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం, లిటిల్ ఎంగిల్స్ ప్రిన్సిపాల్ మైబలీ, కరస్పాండెంట్ జగదీష్, పీఈటీ దామోదర్, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్‌గౌడ్, బోయ రవి, కట్ట సురేష్‌కుమార్ గుప్తా, గోవర్ధన్ పాల్గొన్నారు.

# కల చెదిరింది కథ మారింది కన్నీరే ఇక మిగిలింది

## ప్రకృతి ప్రకోపం - జనజీవనం చిన్నాభిన్నం



**అక్షర విజేత ఖమ్మం :-**"మా ఇల్లు మూడు కోట్లు అయింది మా కారు 50 లక్షలు మా ఇంట్లో ఎవరి ఫోను చూసినా లక్షకు పైనే మా అబ్బాయిది స్పోర్ట్స్ బైక్ అదికూడా రెండు లక్షల పైనే మొన్ననే పది లక్షల పెట్టి హెూమ్ థియేటర్ చేయించాం మాకు అన్నీ ఉన్నాయి ఇంటి ముందు డ్రైనేజీ తప్ప " మేము గొప్ప అహం బ్రహ్మాస్ అంటూ ఎక్కడెక్కడ ప్రకృతిని చె రబట్టి చెట్లు నరికేసి ఆటలాడుకున్న నయా సంపన్న వర్గాలు పకృతి పగబడితే ఎలా ఉంటుందో శాంపిల్ మాత్రమే ఇది. ఇకనైనా మేల్కోండి సముద్రం పెరుగుతుంది ఋతువులు మారుతున్నాయి, ప్రకృతి హెచ్చరిస్తున్నది అర్థం చేసుకొని ప్రకృతి కనుక్కునంగా జీవనం అలవాటు చేసుకోండి పేదోడి కష్టం వరద పాలు మున్నేరు వరదలతో ఖమ్మం ప్రజలు కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. టీవీలు ప్రజలు బియ్యం పప్పులు నిత్యవసర వస్తువులు ఇలా కష్టపడి సంపాదించిన సొమ్ము అంతా వరదల పాలయింది బైకులు సైకిళ్లు కొట్టుకుపోయాయి.కాలనీలు ఇళ్లలోకి బురదచేరింది.పునరావాస కేంద్రం నుంచి ఇళ్లకు వెళ్లిన బాధితులు కన్నీరుపెట్టు కుంటున్నారు. ప్రభుత్వం కుటుంబానికి 10,000 చొప్పున పరిహారం ప్రకటించగా దాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. బఫర్ జోన్ లో ఇల్లు కట్టడం వల్లే ప్రమాదం జరిగిందని నిపుణులు చెబుతున్నారు. ఖమ్మంలో మున్నేరు నది బఫర్ జోన్ ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంతోనే చాలా ఇండ్లు వరదకు ప్రభావితం అయ్యాయి. గతంలో 36 అడుగుల వరద ప్రవాహం ఉన్నా కూడా ఖమ్మం నగరాన్ని వరద తాకలేదు. ఈసారి తక్కువ సమయంలోనే వందల ఇండ్లు ధ్వంసం అయ్యాయి. మొదటి ఫ్లోర్ వరకు నీళ్లు వచ్చాయి. మరోవైపు చెరువులు నాళాలను పూడ్చివేసి వెంచర్లు వేశారు. ఉదాహరణకు లకారం చెరువు .దీనితోఅవికు చించిపోయాయి వరద ప్రవాహం నగరాన్ని ముంచివేసింది కట్టు బట్టలతో వెళ్లిన స్థానికులు ఇండ్లకు చేరుకునేసరికి నామరూపాలు లేకుండా పోయిన ఇండ్లు సామగ్రి చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఇండ్లు రోడ్లు అనే తేడా లేకుండా వరద మేట వేయడంతో అడుగు తీసి అడుగు వేయడం కష్టమవుతుంది. మున్నేరు వరదలు భారీ వర్షాల నేపథ్యంలో 39 ప్రవాస కేంద్రాలు ఏర్పాటు చేసి 7090 మందిని తరలించారు. సోమవారం ఉదయానికి వరద తగ్గ డంతో దాదాపు సగం మంది ఇళ్లకు చేరుకున్నారు. కంపు కొడుతున్న పరిసరాల మధ్య ఇళ్లలో పేరుకుపోయిన బురదను శుభ్రం చేసుకుంటున్నారు .ఖమ్మంలోనే బొక్కల పడ్డ,మోతినగర్, మమతరోడ్ కానాపురం ,వెంకటేశ్వర్ నగర్ దంసలాపురం, దానవాయిగూడెం రూరల్ మండల ంలోని కరుణగిరి,జ లగమ నగర్ పలు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు జలమయం అయినవి ఖమ్మం రూరల్ మండలంలోని మున్నేరు వరద కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పునరుద్ధరణకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఖమ్మం పట్టణంలో పంపింగ్ వెల్స్ పనిచేయడం లేదు నీ టి సరఫరా ఆగిపోయినది కొన్ని కాలనీలో విద్యుత్ సరఫరా లేదు మోటర్లు పనిచేయడం లేదు. విద్యుత్ నష్టం ఖమ్మం 7.7 కోట్లు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మున్నేరు ముంపు బాధితులకు చేయూత



**అక్షర విజేత ఖమ్మం:-**ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా మున్నేరు ఉగ్రరూపం దాల్చడంతో ఇండ్లలోకి వరద పోటెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి సోమవారం ఉదయం హుటాహుటిన ఖమ్మం చేరుకున్న విషయం తెలిసిందే.ఎంపీ వద్దిరాజు వెంటనే రంగంలోకి దిగి వరద ముంపునకు గురైన ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించారు, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఓదార్చారు ,తానున్నానని భరోసానిచ్చారు.సోమవారం సాయంత్రం ఆయన బాధితుల ఇండ్లకు బీఆర్ఎస్ శ్రేణుల ద్వారా నిత్యావసరాలను అందించారు. .ఇందుకు కొనసాగింపుగా ఎంపీ రవిచంద్ర మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున నిత్యావసరాలను మున్నేరు ముంపునకు గురైన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాలకు పంపించారు.ఎంపీ వద్దిరాజు మంగళవారం ఉదయం ఖమ్మం బురహాన్ పురంలోని తన నివాసం వద్ద నిత్యావసరాల సంచులతో నిండిన వాహనాలను ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ జేడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం,బెల్లం వేణు, తోట వీరభద్రం ,గుండ్లపల్లి శేషగిరిరావు తదితర ప్రముఖులు,తన అభిమాన గణంతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఆ తర్వాత కొద్దిసేపటికి నిత్యావసర సరుకులతో కూడిన వాహనాలు కాల్వొడ్డు,బొక్కలగడ్డ,గణేష్ నగర్ ,వెంకటేశ్వర నగర్,సారథి నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ తదితర చోట్లకు చేరుకున్నాయి.

# నేలకొండపల్లిలో ఘనంగా వై.యస్.ఆర్ వర్థంతి

**అక్షర విజేత నేలకొండపల్లి :** .02.08.2024 పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో నేలకొండపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డా..వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15 వర్ధంతి ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని వైయస్సార్ విగ్రహానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో మేకపోతుల సురేష్,సోమన బోయిన సాయి నవీన్,రాయపూడి రోహిత్,తాత అఖిల్,వేముల సాయి,పసుపులేటి శివ,దేశ బోయిన, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..




# న్యూ లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**అక్షర విజేత ముదిగొండ:-** మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ డిప్యూటీ సీఎం తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఈ రోజున ముదిగొండ మండలంలో ముంపుకు గురైన గ్రామాల ను సందర్శించటలో భాగంగా ఈ రోజున న్యూ లక్ష్యం పురం గ్రామంలో సందర్శించి అక్కడ ముంపు బాధితులను పరామర్శించి వారికి తగిన అవసరాలను సమకూర్చి పెట్టవలసిందిగా తగు చర్యలను తీసుకొనవలసినదిగా అధికారులకు హుకుం జారీ చేసినారు. బట్టి విక్రమార్క మాట పట్ల అపార నమ్మకం ఉన్న మండల ప్రజలు మరియు న్యూ లక్ష్మీపురం ప్రజలు స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అజ్గర్ , మహమ్మద్ రఫీ, కొట్టే శ్రీనివాసరావు, పల్లె పొంగు రమేష్, పెద్ద పొంగు రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెరిక సింగారం వేణుగోపాల్ స్వామి దేవాలయములో చోరీ



**అక్షర విజేత నేలకొండపల్లి : ఖమ్మం జిల్లా:** కూసుమంచి మండలం పెరికసింగారం వేణుగోపాల్ స్వామి దేవాలయంలో చోరీ..అర్ధరాత్రి దేవాలయం గోడ పగులగొట్టి లోపలికి వెళ్ళిన దొంగలు.గర్భగుడిలోకి ప్రవేశించి స్వామి వారి ఆభరణాలు అపహరణగర్భగుడి ఎదురుగా ఉన్న ప్రాకారం ను పగులగొట్టిన దుండగులు.గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపే ప్రయత్నం చేసినట్లు అనుమానిస్తున్న స్థానికులు.

# వరద ఉధృతికి గురైన రోడ్లను పంటలను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యలి



**అక్షర విజేత నేలకొండపల్లి :** సుర్దేపల్లి గ్రామం నుండి కిష్టాపురం గ్రామంకి వెళ్లే రహదారి వరద ఉధృతికి గురైన రోడ్డును పరిశీలించారు. అలాగే వంతెన నుంచి వరద కారణంగా జరిగిన పంట నష్టం,ప్రస్తుత పరిస్థితుల గురించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.నష్ట పోయిన రైతన్నల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి. ఇబ్బందులు పడుతున్న బాధితులకు పునరావాసం, ఆహార వసతులు, వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు మాజీ సి డి సి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అనగాని నరసింహారావు కొండగాని వెంకటేశ్వర్లు తోళ్లశీను, తోళ్ల బాబు, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే కందాళ



అక్షర విజేత ఖమ్మం: ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి,రాజీవ్ గృహకల్ప కాలనీ నందు వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి,బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి గారు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు కెపి వివేకానంద,పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,సండ్ర వెంకట వీరయ్య మరియు కందాళ ఉపేందర్ రెడ్డి

# దొంగలొస్తున్నారు జాగ్రత్త

**- ఇంటి తలుపు తడుతున్నారు**

**- గడ్డపారలతో దుకాణాల షెట్టర్లు పగులగొట్టి చోరీ చేస్తున్నారు.లి**

**- సీసీ కెమెరాలు ఉన్న దర్జాగా వచ్చి దొంగతనం చేస్తున్నారు**

**-జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్ల వద్ద పలు దుకాణాలలో వేకువజామున వరుస దొంగతనాలు**

**-పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:గద్వాల పోలీసులు**

**అక్షర విజేత గద్వాల్ టౌన్:** గద్వాల వేకువ జామునదర్జాగ వస్తున్నారు అందినకాడికి దోచుకుని వెళ్తున్నారు. వేకువజామున అందరు నిద్రలో ఉంటారని మమ్మల్ని ఆపేదెవరని ఇలా తెగిస్తున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు దుకాణాలలో చోరీలు కలకలం రేపాయి. వివరాలకు వెళ్లితే.జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ కు కూత వేటు దూరంలో సోమవారం నాలుగు గంటల ప్రాంతంలో ఓ కంప్యూటర్స్ దుకాణాని గుర్తుతెలియని దొంగలు గడ్డపారతో షెట్టర్ ను ధ్వంసం చేసి దుకాణం కౌంటర్లో ఉన్న దాదాపు ముప్పై వేల రూపాయలు ఎత్తుకెళ్లారు. అలాగే కృష్ణవేణి చౌరస్తా సమీపంలో గల ఓ మొబైల్ దుకాణం షెట్టర్ ను గడ్డపారతో ద్వంసం చేసి చొరబడి ఏమి దొరకకా పక్కన ఉన్న మరో దుకాణంలోకి చొరబడ్డారు. అక్కడ కూడా ఏమి దొరకకా వెనుదిరిగారు. ఇలా నాలుగు షాపులో ఒకే సారి చోరికి యత్నించారు. విషయం తెలుసుకున్న గద్వాల టౌన్ పోలీసులు చోరి జరిగిన దుకాణాలను పరిశీలించారు. కొత్తబస్టాండ్ ఎదురుగా ఉన్న కంప్యూటర్స్ షాప్ ను సందర్శించి సిసి కెమెరాలో రికార్డు అయిన వివరాలను సేకరించారు. దుకాణం షెట్టర్ను ధ్వంసం చేసే సన్నివేశం స్పష్టంగా రికార్డయ్యాయి. వేకువ జామున ఈ సంఘటనలు చోటు చేసుకోవడంతో పట్టణ ప్రజలు ఇతర వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయండి

### యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ డిమాండ్



అక్షరావిజేత రాజో: ట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను ( సి పి ఎస్) రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను ( ఓ పి ఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జోగుళాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాల్సిన ప్రభుత్వం కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయకుండా యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను (యు పి సి) తీసుకొనిరావడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ (సి పి ఎస్) విధానం వలన ఉద్యోగ విరమణ తరువాత ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. సి పి ఎస్, యు పి ఎస్ విధానం లను అమలు చేయకుండా, పాత పెన్షన్ స్కీమ్ నే తిరిగి పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు

# పోషణ ఆహారంపై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత అశ్వారావుపేట :** సెక్టార్లలో నారం వారి గూడెం కాలనీ పాపిడి గూడెం గ్రామం కేశప్ప గూడెం గ్రామం అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ జె వరలక్ష్మి ఆధ్వ ర్యంలో. అందరికీ కమ్యూనిటీ భాగస్వామ్యం చేస్తూ ప్రతి ఇంటికి పోషణ ఆహారంపై అవగాహన కల్పిస్తూ ప్రతి లబ్ధిదారునికి ఇంటి పరిశుభ్రత మరి పరిసరాల పరిశుభ్రత పిల్లల బరువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ. ఈసీసీఈ గురుకులంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను ఫ్రీ ప్రైమరీ స్కూల్‌గా రూపొంది ంచబడుతుందని. ప్రతి ఒక్క బిడ్డను అంగన్వాడీ స్కూల్లో విద్య అభ్యసించే విధంగా నూతన జాతీయ విద్యా విధానంలో అమల్లోకి వచ్చిందని. పిల్లలకు కొత్త సిలబస్ నేర్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు. అంగన్వాడి టీచర్లు టి శాంత కుమారి.ఏఎన్ఎం. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వరదలో పంటనష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

### ఎకరకు 25 వేల రూపాయలు చెల్లించాలి- ఎండి జబ్బార్ - సిపిఎం జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** జిల్లాలో గత ఐదు రోజుల నుండి భారీ వర్షాలు పడుతున్నాయి, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాల్లో దాదాపు 800 ఎకరాల వరి పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు వెంటనే ఇవ్వాలి. ఎకరా ఒక్కంటికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఎండి జబ్బర్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఇల్లు వివిధ ప్రాంతాలలో కూలిపోయిన ఇల్లు కూలిన వారికి ఇందిర ఆవాస్ యోజన కింద కొత్త ఇల్లు నిర్మాణం చేయాలి. తక్షణ సహాయం క్రింద ఒక లక్ష రూపాయలు మంజూరు చేయాలి. పానగల్లు మండలం చిక్కడపల్లి గ్రామం లో మహిళ కాలువ వాగుల్లో కొట్టుకుపోయి చనిపోయినది. 20 లక్షలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు జిల్లాలో రోడ్లు పంచాయతీరాజ్, ఆర్ బి దెబ్బతిన్నాయి. వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేయాలని, గోపాల్ దిన్నె రిజర్వాయర్ కాలువ దెబ్బ తిన్నది. వనపర్తి పట్టణంలో ప్రధాన రోడ్డు గుంతల మయం అయినది వెంటనే నిర్మాణం చేయాలి. వెంటనే ప్రజలను రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ, జిల్లా శాసనసభ్యులకు, జిల్లా అధికారికి, జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు

# నిరుపేద ఆడపడుచులకు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :**గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల మండలం మరియు గద్వాల టౌన్ 47 మందికి షాదీ ముబారక్ 1లక్ష 116 రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగినది ఎమ్మెల్యే మాట్లాడుతూ.నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు.ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ గద్వాల మండలం గద్వాల టౌన్ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు అలాంటివి ఏమి లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు.గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేరడం జరిగింది. భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము భవిష్యత్తులో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్ గౌడ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, పూడూరు కృష్ణ రిజ్వాన్, ప్రియాంక కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపీ రెడ్డి, మాజీద్, సతీష్, షుకుర్, గోవిందు, ధర్మ నాయుడు, నరేందర్ రెడ్డి, రాముడు , కురుమన్న, వంట భాస్కర్, లక్ష్మీ కాంత్ రెడ్డి, కేశవరెడ్డి, పూడూరు శ్యామ్, పూడూరు రఘు, అన్వర్ , మోబిన్, పవన్ యాదవ్, ఫయాజ్, గంట రమేష్, అన్వర్, దౌలన్న ,పూడూరు చిన్నయ్య, గోపాల్, రంజాత్, వీరేష్ కొత్త గణేష్, శ్రీనివాస్ యాదవ్, రామచందర్, బాలాజీ, రఘు, ప్రవీణ్, ప్రీతం నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :**తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ఐ ఎఫ్ టి యు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా డిపిఓ శ్యాంసుందర్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఐఎఫ్టియు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న సిబ్బందిని మొత్తాన్ని పర్మినెంట్ చేయాలి గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలి గ్రాంట్ నుంచి వేతనాలు ఇవ్వాలి గ్రామ పంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్లో ఉన్న జీతాలు రాకుంటే ఏమి తిని బతకాలి ఎలా పని చేయాలి జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధులు నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి చెల్లించాలి ప్రతినెల నెల జీతాలు చెల్లించాలి మల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి రెండు నెలల నుండి 8 నెలల వరకు పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ వసతులు తల్లి ప్రేమ చూపుతుందని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని ఎడల రానున్న రానున్న వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాము గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము పెరిగిన ధరలకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు జూలకల్లు మధు వెంకటరామిరెడ్డి చంద్రాములు కురుమన్న మాదన్న బీసన్న నల్ల స్వామి ఎర్రన్న కృష్ణ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్

# పనిలో అలసత్వం వహిస్తే సహించేది లేదు ఎమ్మెల్యే జారే

## రింగుబండ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గతంలో కురిసిన భారీ వర్షాలకు గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టు గండిపడి పూర్తిగా తగ్గిపోవడం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి మూడు కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. వెనువెంటనే మళ్లీ భారీ తుఫాన్ రావడంతో పనులు మధ్యలోనే ఉండటం వలన రింగుబండ ప్రాంతం తెగిపోవడంజరిగింది. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆ ప్రాంతాన్ని ప్రాజెక్టును పరిశీలించి వాతావరణం అనుకూలించిన వెంటనే ఆలస్యం చేయకుండా రింగు బండను పూర్తి చేసి దిగువనున్న రైతులకు నీరందించాలని రాత్రి పగలు అనే తేడా లేకుండా రింగుబండ పనులు రెండు మూడు రోజుల్లోపూర్తి చేసి రైతులకు నిరంధిం చివారిని ఆదుకోవాలని. గుత్తేదా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నండ్రు రమేష్.పణి. నవీన్.స్థానిక కాంగ్రెస్ నాయకులు, పరిసర ప్రాంత గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, తదితరులుపాల్గొన్నారు,

# ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో పని చేయాలి ఎమ్మెల్యే : మట్టా

**-అధికారులు అప్రమత్తంగా ఉండాలి- వర్షాల వలన నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయాలి**

**-తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి**



**అక్షర విజేత /సత్తుపల్లి :** ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో పనిచేయాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశించారు .సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల వలన తీసుకున్న చర్యలు, వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు కారణంగా నష్టపోయిన పంటలకు పంట నష్టం అంచనా వేయాలని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. చెరువులు, వాగులు, కుంటల ప్రస్తుత నీటి మట్టం, గండ్లు, అలుగుపడిన వాటి వివరాలు ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే అందించాలన్నారు. నియోజకవర్గంలో పాడైనా రోడ్లకు ఆర్‌బి, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రవేట్ మెడికల్ ల్యాబ్ వైద్యశాలలపై దృష్టి పెట్టండి

**మెడికల్ ల్యాబ్ దోపిడిని అరికట్టండి - టెస్టుల పేరుతో దోపిడి చేస్తున్న ఆసుపత్రుల పైన చర్యలు తీసుకోండి**

**డి.ఎస్.పి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రులు ల్యాబ్ మెడికల్ దోపిడి పై దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ధర్మ సమాజ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు మంగళవారం డిఎంహెచ్ఓ కి వినతి పత్రాలను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రిలో దోపిడీ అరికట్టాలని మెడికల్ ల్యాబ్ రిపోర్ట్ దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజల జీవితాలతో ప్రైవేట్ మెడికల్ ఆసుపత్రులు దోపిడి అధికమైందని కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని వారన్నారు జిల్లా కేంద్రంలో. అరికట్టే నాయకుడు లేదని ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ మెడికల్స్ చిన్న జ్వరమని వెళ్తే అధిక మొత్తంలో మందులు రాస్తూ టెస్టులు చేస్తూ సామాన్య ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వీరి పైన కఠిన చర్యలు తీసుకొని సామాన్యులకు ప్రైవేట్ వైద్యం అందుబాటులో తేవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ధర్మసమాజ్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిను తనిఖీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందక ప్రైవేట్ ఆస్పటల్ ఆశ్రమిస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాసుపత్రి మెరుగైన వైద్యం అందించాలని సామాన్యులకు అన్ని వసతులతో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం సేవలు ఏర్పాటు చేయాలని సీజనల్ వ్యాధులు పెరిగిపోవడంతో ప్రభుత్వం మెరుగైన వైద్యం అందకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు.సామాన్య ప్రజలు వెళు న్నారని తక్షణమే జిల్లా అధికారి ప్రైవేట్ ల్యాబ్ మెడికల్ తనిఖీలు చేసి దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిఎస్పి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అశోక్ నాగరాజు మండల నాయకులు రామ్. రాము తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ నర్సింహారెడ్డికి ఘన నివాళులు



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :** గద్వాలలో గ్యాస్ నర్సింహా రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు మహబూబ్ నగర్ ఎంపీ డి కె. అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే డి కె భరత సింహారెడ్డి. మంగళవారం గద్వాలలోని ఎస్వి ఈవెంట్ హాల్‌లో నిర్వహించిన నర్సింహారెడ్డి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డి కె కుటుంభంతో నర్సింహారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత - హరీష్ రావుపై ఎటాక్

**-బి ఆర్ఎస్ నేతల వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం, కేటీఆర్.**




**అక్షర విజేత ఖమ్మం:-**మున్నేరు వరద బాధితులను పరామ ర్శించడానికి ఖమ్మం వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. వాహనాల అద్దాలు పగిలాయి. సంతోష్ రెడ్డి అనే టీఆర్ఎస్ కార్యకర్తకు గాయాలయ్యాయి. ఖమ్మంలోని కాలవొడ్డు మంచి కంటి నగర్ లో వరద బాధితుల పరామర్శకు వచ్చిన సందర్భంగా ఈ రాళ్ల దాడి జరిగినది.బీఆర్ఎస్ నేతలపైదాడినిఖండించిన కేటీఆర్ఖమ్మంలో కాంగ్రెస్ గుండాల దాడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్.మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనఅని అన్నారు.ప్రజలకు సాయం చేయటం చేతగాక.. సాయం చేస్తున్న వాళ్లను చూసిఓర్వలేకే ఈదాడికితెగబడ్డారు .మీరు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పాప్రజలకు సేవ చేయటం చేతకాదు..సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటమా? సిగ్గు చేటు ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి.ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే.. ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరు.చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారు. మీకు సరైన సమయంలో బుద్ధి చెప్పటంఖాయం అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయల విరాళం అందించిన భాగం



**అక్షర విజేత బోనకల్ :** ఖమ్మం జిల్లాలో తుఫాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించటానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు గురువారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి తండ్రిగారైన భాగం నాయుడు, చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు ల సమక్షంలో అందజేసినారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన భాగం నాగేశ్వరావు ను జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల తో పాటు పలువురు అభినందించినారు.

## నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది ఎమ్మెల్యే : మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి :** భారీ వర్షాలు, వరదల వలన నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలంలోని జయలక్ష్మీపురం, బీరపల్లి, రాయుడుపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలు, పాడైనా రోడ్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఇండ్లు, పంటలు నష్టపోయిన కుటుంబాలతో మాట్లాడి వివరాలు తెలుసుకొని భరోసా కల్పించారు. పాడైనా రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తామన్నారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి, తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అధికారులు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చినుకు పడితే అంతే సంగతి

**వాహనదారులకు ఇబ్బందులు - విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బందులు**



**అక్షరవిజేత,బషీరాబాద్:** బషీరాబాద్ మండల కేంద్రంలో కొద్దిరోజుల కురుస్తున్న వర్షాలకు రైల్వే గేట్ నుంచి గ్రామపంచాయతీ దగ్గర వర్షం పడటంతో రోడ్డంతా గుంతల మయం రావడంతో వాహన దారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్న వర్షం పడితే అంతా చాలు అంతా బురద మాయమవుతుంది. బురదమయం కావడంతో వాహానాదారులు గుంతలలో పడి హాస్పిటల్ పాల్ అవుతున్నారు. ప్రతిరోజు ఒకరిద్దరూ వాహనదారులు గుంతలలో పడి హాస్పిటల్ పాలవుతున్నారని. అక్కడున్న ప్రజలు అంటున్నారు. ఇకనైనా గుంతలు పుడిచి రోడ్డు వేయాలని అక్కడున్న ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి స్థల పరిశీలన

**-600 బెడ్ల అత్యాధునిక సదుపాయాలతో ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం కలెక్టర్ ఎమ్మెల్యే**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, గవర్నమెంట్ జర్నల్ హాస్పిటల్ లతో మెడికల్ హబ్ ఏర్పాటు త్వరలోన భూమి పూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, కలెక్టర్. వనపర్తి జిల్లా కేంద్రంలో మెడికల్ హబ్ ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ క్రమంలోనే వనపర్తి పట్టణ శివారు సర్వేనెంబర్ 200లలో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం కేటాయించిన 50 ఎకరాలలో నే గవర్నమెంట్ జర్నల్ హాస్పిటల్ ను సైతం నిర్మించనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారితో కలిసి ఆయన ఆసుపత్రి నిర్మాణానికి కావాల్సిన స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక సదుపాయాలతో నిర్మించే ఈ 600 పడకల ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రి వనపర్తి జిల్లా ప్రజలకు పూర్తిస్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు

# ఖమ్మం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం

**హరీష్ రావు,జగదీశ్ రెడ్డి**




**అక్షర విజేత ఖమ్మం:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్,గుంటకండ్ల జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలబడడం మా బాధ్యత అని బి ఆర్ఎస్ నాయకులు ముక్తకంఠంతో చెప్పారుమున్నేరు ముంపు బాధితులను పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ ప్రముఖులు మంగళవారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు హరీష్ రావు,అజయ్ కుమార్, జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, శంభీపూర్ రాజు,ఎమ్మెల్యేలు వివేకానంద, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు మదన్ లాల్, భూపాల్ రెడ్డి, కోటేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్ కమల్ రాజ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితరులు ఉన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్,ఉప్పల వెంకటరమణ,గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో రైతు కంట కన్నీరు

**మండల వ్యాప్తంగా నష్ట పోయిన పత్తి,వరి రైతులు- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకలు**

**అక్షర విజేత బోనకల్ :** రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పత్తి, వరి సాగు చేసే రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తి పంట పూత పిందె వచ్చే దశలో భారీ వర్షాలు రావడంతో పూత రాలిపోయి దిగుబడి తగ్గుతుందని పత్తి రైతులు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా 2160 ఎకరాల్లో పత్తి పంట,1860 వరి పంట నీట మునిగిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. రావినూతల గ్రామానికి చెందిన బొమ్మకంటి సైదులు అనే రైతు కి చెందిన సర్వే నెంబర్ 81/ఆ లో సాగు చేసిన నాలుగు ఎకరాల పత్తి పంట బారి వర్షాలకు పొలం పక్కన ఉన్న వాగు ఉప్పొందంతో వాగు ఉధృతికి సుమారు రెండు ఎకరాల పంట నీటిలో మునిగి కొట్టుకొని పోయింది. దానితో పాటు ఇటీవల తన చేనుకి తోలించిన వెయ్యి ట్రిప్పులు చెరువు మట్టి కూడా కొట్టుకొని పోయిందని, వ్యవసాయ శాఖ అధికారులు తన చేనును పరిశీలించి ప్రభుత్వం నుండి




సాయం వచ్చేలా చేయాలని రైతు బొమ్మకంటి సైదులు వాపోతున్నాడు. బొమ్మ కంటి సైదులు పొలంతో పాటు వాగు వెంట ఉన్న పలువురి రైతుల పొలాలు కూడా వాగు ఉధృతికి పంట కొట్టుకొని పై తీవ్రంగా నష్టపద్దారు. నష్టపోయిన రైతుల అందరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

## విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్న వివేకానంద హై స్కూల్ విద్యార్థులు

**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగం లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 30 నుంచి 1వ తేదీ వరకు సెకండ్ సౌత్ జోన్ టార్గెట్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తృతీయ స్థానం కైవసం చేసుకున్నది. ఈ విషయాన్ని వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ టి. లింగ స్వామి మరియు పిఈటీ ఉమాశంకర్ మంగళవారం ఒక ప్రకటన తెలియజేశారు. ఈ పోటీల్లో పురుషుల భాగంలో తెలంగాణ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్లో తెలంగాణ జట్టు గెలుపొందింది. తర్వాత ఆంధ్రప్రదేశ్



తమిళనాడు జట్లు రెండు మ్యాచ్లో కూడా చిన్నపాటి విజయం సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలియజేశారు. ఈ సెమీ ఫైనల్ లో పుదుచ్చేరి క్రీడాకారుల మధ్య జరిగిన మ్యాచ్లో తెలంగాణ జట్టు ఓటమిపాలైంది. ఇంకా ఈ టోర్నమెంట్లో తెలంగాణ జట్టుకు కర్ణాటక పుదుచ్చేరి ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు జట్టుతో పోటీ పడి మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో, వివేకానంద స్కూల్ కి చెందిన విద్యార్థులు యశ్వంత్ తండ్రి గోపాలకృష్ణ జటప్రోల్ గ్రామం, శశాంక్ తండ్రి శేఖర్ ఐజ మండలం, యోగేష్ తండ్రి వెంకటేశ్వర్లు కాలూరు గ్రామం అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్టీ లింగస్వామి సంతోషం వ్యక్తం చేశారు.

## అయిజ బిఎస్పి మండల స్థాయి సమావేశం

**అక్షర విజేత/అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఆదివారం అనగా తేదీ 08-09-2024 న బహుజన్ సమాజ్ పార్టీ అయిజ మండల విస్తృత స్థాయి సమావేశంను ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా BSP రాష్ట్ర EC మెంబర్ మరియు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ శ్రీ గణపురం కృష్ణ హాజరవుతున్నారు.ఆయన ఈ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నిర్మాణం,త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడడం జరుగుతుంది.ఈ విస్తృత స్థాయి సమావేశానికి



అయిజ మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలతో పాటు అలంపూర్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ కమిటీ నాయకులు,జిల్లా స్థాయి కమిటీ నాయకులు,సీనియర్ నాయకులు హాజరు కాగలరని మనవి.సమయం మధ్యాహ్నం 2గంటలకుస్థలం అయిజ మండల కేంద్రం తాండ్రపాడు రోడ్డు ఇట్లు ఆకేపోగు రాంబాబు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా..

# మండలంలో పలు చెరువులను పరిశీలించిన అధికారులు

## బోనకల్ ఆళ్లపాడు రహదారికి మరమ్మత్తులు



**అక్షర విజేత బోనకల్** : రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులన్నీ పూర్తిగా నిండి జలకళను సంతరించుకున్నాయి. గురువారం కలకోట మోటమర్రి బోనకల్ లోని చెరువు కట్టలను, అలుగులను, గురువారం ఎన్ ఎస్ పి డి తమ్మారపు వెంకటేశ్వర్లు ఏఈ రాజేష్ తో కలిసి, తాసిల్దార్ పున్నం చందర్ పరిశీలించారు. గండిపడిన చోప్పకట్లపాలెం చెరువు గండి పూడిపించడం జరిగినది. బోనకల్ నుండి ఆళ్లపాడు వెళ్ళు రహదారి ఇటీవల వర్షాలకు దెబ్బతినడంతో ఆర్ అండ్ బి అధికారులతో కలిసి మరమ్మత్తులు చేయించడం జరిగినది. మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర వసతి గృహంలో 42 సంవత్సరాల క్రితం నిర్మించిన మూడు పాత భవనాలను పరిశీలించి వాటిని కూల్చివేయాలని ఆదేశించారు. ఇటీవల వర్షాల సమయంలో కలకోట,చెరువుకు గండిపడే అవకాశం ఉన్నందున సుమారు 600 ఇసుక బస్తాలు, కట్టకు అడ్డుగా వేయించిన కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ ని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, వసతి గృహం ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ పైసలు ఇవ్వలేదు అని ఇంటికికి వెళ్లి దాడి చేసిన ధర్మ రెడ్డీ

**అక్షర విజేత/గట్టు:** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామం లో దళిత యువకుడు పై దాడి చేసిన సంఘటన వడ్డీ పైసలు ఇవ్వకపోతే పెట్రోలు పోసి మీ కుటుంబం మొత్తం తగలబెడతానని ఉక్కుమ్ కాళ్లు మొక్కిన కనికరించని వైనం ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి అని బాధితులు వాపోతున్నారు దళితులపై నానాటికి పెరిగి పోతున్నరెడ్ల దాడులు,ధర్మరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి జోగుళా ంబ గద్వాల జిల్లా గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన మల్దకల్ అనే దళిత వ్యక్తి అదే గ్రామానికి చెందిన ధర్మ రెడ్డి అనే వ్యక్తి దగ్గర 20,000 అప్పు చేశాడు ప్రతీ సంవత్సరం దానికి వడ్డీ కడుతూ వస్తున్నాడు అప్పు చెల్లించా లంటూ ఇంటికొచ్చి అడగగా 15రోజులు గడువు ఇవ్వాలని ధర్మ రెడ్డీనీ ప్రాధేయపడగా వినలేదు.కాళ్లు మొక్కిన,కనికరించలేదు గ్రామస్తులు అందరు చూస్తుండగా లాగి తన్నడం మొదలు పెట్టాడు తన్నడం కే కాకుండా మాదిగ లంజా కొడకా అంటూ చెంప పైన కొడుతూ దాడి చేశాడు.పైసలు కట్టకపోతే పెట్రోల్ పోసి కుటుంబం మొత్తం తగలబెడతాని హుకుం జారీ చేశాడు ఎక్కడ దొరికితే అక్కడ దాడి చేస్తానని బెదిరించారు.కేవలం దళితుడు వీడు బలహీనుడు మనల్ని ఏమి చేయలేడు అనే దాడులు చేస్తున్నారు ఇలాంటి అహంకారులకు పోలీసులు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది కావున పై అధికారులు స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని వారు కోరడం జరిగింది.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలి గద్వాల పట్టణంలోని ఎస్వీఎం డిగ్రీ కళాశాల సమీపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఈ సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరచుకోవాలని ఈ పథకం కింద ప్రయోజనాలను పొందే దుకు రుణ గ్రహితలకు డిజిటల్ ఐడి పీఎం విశ్వకర్మ డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ శిక్షణ కాలంలో రుణాగ్రహితలకు టైలరింగ్ పథకంకు సంభవించిన రూ.15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సహకం అందిస్తుందని అన్నారు.. వృత్తి శిక్షణ కేంద్రంలో 7రోజుల ప్రాథమిక శిక్షణ పూర్తి అయిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు.18 రకాల చేతివృత్తులు కార్పెంటర్, కమ్మరి, గోల్డ్ స్మిత్, కుమ్మరి, మేస్త్రీలు, చాప ,చీపుర్లు, మొదలగు పనిచేసే వారికి ఈ పథకం వర్తింప చేస్తుందని మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. సాంప్రదాయ హస్తకళలను కాపాడటం : చేతివృత్తుల వారికి మరియు వారి నైపుణ్యాలకు తోడ్పాటు అందించడం ద్వారా భారతదేశం యొక్క వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని కాపాడట ంలో మరియు ప్రోత్సహించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని ఈ నిబద్ధత భవిష్యత్ తరాలకు పాత- పద్ధతులను ప్రసారం చేయడానికి నిర్ధారిస్తుంది, ఈ సంప్రదాయాలు కొన సాగడానికి మరియు అభివృద్ధి చెందడానికి అనుమతిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దాసు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ,కిష్టన్న, డబ్బిలేటి నరసింహ, చిత్తారి కిరణ్, కృష్ణం రాజు హాజరయ్యారు

# చిన్నోనిపల్లి రిజర్వాయరు డ్యాం నుండి నీటి విడుదల ఫలించిన ఇరిగేషన్ అధికారుల కృషి



**అక్షర విజేత/గట్టు:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం గట్టు మం డలం చిన్నోనిపల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి బారి నుండి అతి బారి వర్షాలు కురవడంతో చిన్నోనిపల్లి రిజర్వాయర్ డ్యాంలోకి నీరు పెరగడంతో చిన్నోనిపల్లి గ్రామంలో నుండి నీటిని బయటకు వెళ్లే విధంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉంటూ వారి ఆదేశాల మేరకు గత వారం రోజుల నుండి గట్టు మాజీ ఎంపీపీ విజయకుమార్ కాలువ పనులను పరిశీలించడం పనులను త్వరితగతిన చేపట్టాలని నిన్న కాలువ దగ్గర బ్లాస్టింగ్ చేయించడం జరిగింది.దీనితో పాటు గట్టు తహసీల్దార్ ఇరిగేషన్ ఈ ఈ రాయిముద్దీన్ ఏ ఈ ఉపేందర్ కాంటాక్ట్ సునీల్ తీవ్రంగా శ్రమంచి ఎట్టకేలకు సమాంతర కాలువ ద్వారా నీటిని బయటకు విడదల చేయడం జరిగింది చిన్నోనిపల్లి గ్రామస్తులు ఏఈ ఉపేంద్ర కు కాంట్రాక్టర్ సునీల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నీటి విడుదల కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ ఉమా దేవేందర్ గ్రామ పెద్దలు శ్రీనివాసులు ఈ జయరాం గౌడ్ బసన్ గౌడ్ పరమేశు చరణ్ గౌడ్ వీరశేఖర్ కర్వ బీమేష్, ఈరన్న నాగన్న గురన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్లను తనిఖీ చేసిన వైద్య సిబ్బంద




**అక్షర విజేత గద్వాల్ టౌన్:** చికున్ గున్యా ఆర్పిటిసిఆర్టెస్ట్ పాజిటివ్ కేసులకు మాత్రమే క్వాలిఫైడ్ డాక్టర్లు చికిత్స అందించాలని సూచన. ఎస్ఓపి నిబంధనల ప్రకారము రికార్డులను నిర్వహించకుంటే చర్యలు తప్పవని ఆదేశంగద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల గురించి' జోగులాంబ గద్వాల జిల్లా లోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు డయాగ్నస్టిక్స్ సెంటర్స్ లను, ల్యాబ్ లను మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహించు నిర్వాహకులకు మరియు ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు.ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్స అందరూ కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా టెస్ట్ చేసి మలేరియా, డెంగు, చికున్ గునియా, వ్యాధులను పాజిటివ్ గా డిక్లేర్ చేయరాదని , అదేవిధంగా కిట్ మెథడ్ టెస్ట్ ద్వారా పాజిటివ్ వచ్చిన కేసులను టి డి హబ్ పంపించాలని లో డెంగు కేసుకు టెస్ట్ చేసి, మలేరియా కేసుకు స్లైడ్ మెథడు ద్వారా, చికున్ గునియా కేసుకు ఆర్ టి పి సి ఆర్ టెస్ట్ చేసి ,ఈ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన కేసులను మాత్రమే పాజిటివ్ కేసులు అని గుర్తించి వారికి మాత్రమే క్వాలిఫైడ్ డాక్టర్లు చికిత్సలు అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్లలో కచ్చితంగా టెస్టుల పేర్లు, ప్రైస్ లిస్ట్ డిస్ప్లే చేయాలని తెలిపారు. ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ లో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయో మెడికల్, సర్టిఫికెట్ ,పొల్యూషన్ సర్టిఫికెట్ డిస్ప్లేచేయాలని మరియు ఫైర్ సేఫ్టీకి సంబంధించిన సిలిండర్ ల్యాబ్ లో గోడకు ఫిక్స్ చేయాలని.. తెలిపారు.ప్రతిరోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ , నర్సింగ్ హెూమ్స్, క్లినిక్స్, పాలి క్లినిక్స్, ల్యాబ్స్, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రతిరోజు సీజనల్ వ్యాధులకు" సంబంధించిన మలేరియా, డెంగు చికున్ గునియాఅక్యూట్ డయేరియా డిసీజెస్ కేసుల వివరాలను ప్రతిరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంకి ఫామ్ ద్వారా పంపించాలని ఆదేశించారు .ప్రతి ప్రైవేటు హెల్త్ ఫెసిలిటీ నిర్వహించే నిర్వాహకులు అందరూ ఎస్ ఓ పి ప్రకారము రికార్డులను నిర్వహించాలని.. లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 రూల్స్ 2011 ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ప్రవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీస్ సందర్శనలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. కే. నవీన్ కుమార్ రెడ్డి , మరియు కె. మధుసూదన్ రెడ్డి ఇన్చార్జి. డిప్యూటీ. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ మరియు మీడియా ఆఫీసర్ నరసయ్య హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నార